www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 30 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23,గురువారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 30 | Rangareddy | Editor : Yela Purushotham | 23,Thursday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఉప్పల్ డిపో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సిపిఐ పార్టీ నాయకులు



మేడిపల్లి :ఏప్రిల్ 22(నగర నిజం )తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా ఈరోజు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జీూజ ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలవడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆర్టీసీ కార్మికులకు నెరవేర్చాలని మరియు కార్మికులు ముఖ్యంగా – 2021 వేతన సవరణ 30% ఫిట్‌మెంట్‌తో అమలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానత, పెండింగ్ బకాయిలు--పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు, డ్రైవర్లు--కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత, 2019 సమ్మె కేసుల ఉపసంహరణ, సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. కావున వారి డిమాండ్ల నెరవేర్చాలని వారి డిమాండ్ లో నెరవేరేవరకు సిపిఐ పార్టీ వెన్నంటే ఉండి సమ్మెలో వారికి పూర్తిగా మద్దతుగా ఉంటూ పోరాటం వారితో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం య మండల కార్యదర్శి ఒ అధ్యక్షులు కే మహాలక్ష్మి భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ రమాతార, సిపిఐ పార్టీ నాయకులు గణేష్, ఇస్తారి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు యాదగిరి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22 ( నగరనిజం ) : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు యాదగిరి డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ... ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ఈ విధానాలు అసహ్యకరమని, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలు ఎంత మాత్రమూ సహించబోమని గట్టిగా హెచ్చరించారు. సమ్మెను అణచివేయాలని ప్రయత్నిస్తే మరింత ఉధృతంగా ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతను భంగం చేసే కుట్రలు ఎట్టి పరిస్థితుల్లోనూ విజయవంతం కావని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల డిమాండ్లపై స్పందించి, చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి వర్ధంతి వేడుకలు







మహేశ్వరం ఏప్రిల్ 22, (నగరనిజం) :దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రి ఫట్లొల్ల ఇంద్రరెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంద్ర రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఉపసర్పంచ్ జోరల రమేష్, కరొల్ల చంద్రయ్య ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మాజీ వక్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, స్వర్ణగంటి సంజీవ, పోతర్ల అంబయ్య యాదవ్ స్వర్ణగంటి ఆనందం పోల్కం బాలయ్య కాడెమోని ప్రభాకర్ బి ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరనిజం జిల్లా అనుబంధం

## రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్మ కోవాలి దళారులను నమ్మి మోసపోవద్దు .. మార్కెట్ చైర్మన్ బీమా నాయక్





వలిగొండ ఏప్రిల్ 22.( నగర నిజం ) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న నర్సాయిగూడెం, లోతుకుంట, గొల్లపెల్లి పరిధిలో ఉన్న బూర్ల గడ్డ, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాశం సత్తిరెడ్డి, తుమ్మల శ్రీనివాస్,తుమ్మల సంతోష్,కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్, నరేందర్, జక్కజంగారెడ్డి, నర్సాయి గూడెం గ్రామ సర్పంచ్ పసల జ్యోతి,అధ్యక్షులు తుమ్మల లావణ్య,సెక్రెటరీ కాటా మంజుల, వేములకొండ సంతోష, వివోఏ పసల రాణి, లోతుకుంట సర్పంచ్ రాచకొండ రాములు, వార్డ్ నెంబర్లు జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బుర్లగడ్డ మార్కెట్ ప్రారంభోత్సవంలో ప్రారంభోత్సవంలో సర్పంచ్ రాణి మధు, అనురాధ,రాజేశ్వరి,రాధిక,లింగమ్మ, వార్డు నెంబర్లు ఉప సర్పంచ్ వెల్ దొండ కృష్ణారెడ్డి,రైతులు మార్కెట్ సిబ్బంది ఏపీఓ ఆంజనేయులు సీసీలు అశోక్ రవీందర్ బాబు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మీడియా ద్వారా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు దరకు పంటను అమ్ముకోవాలని,దళారులను నమ్మి మోసపోవద్దని, వడ్లను మ్యాచరు వచ్చే విధంగా రైతులు ధాన్యాన్ని అందుబాటులో ఉంచుకోవాలని కోరినారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేసిన నిర్మలా జగ్గారెడ్డి**



సంగా రెడ్డి ఏప్రిల్ 22 :రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుదవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రవలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందరిమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్బరీ విప్లవ వసంత మేఘ గర్జన

**పేదల విల్లిన పోరాటాలు నిర్మిచేందుకు తప్పా అంతరించటానికి కాదు**

**సిపిఐ యమ్ ఎల్) రాంచంద్రన్ జాతీయ కార్యదర్శిమల్లేపల్లి ప్రభాకర్,**




హైదరాబాద్ ఏప్రిల్ 22;:సిపిఐ ( ఎమ్ ఎల్ ) పార్టి ఏర్పడి 57 సంవత్సరాలనుండి భూమి, పీడిత ప్రజల విముక్తి కోసం, ఎందరో వీడిత ప్రజా అమరులు రాజ్యం చేతిలో చంప బడ్డారు, అనేక మంది జైల్లో మగ్గుతున్నారు. కేవలం కొంతమంది సౌభాగ్యా ల కోసం, దేశం లో ఉన్న అడివి, సహజ సంపద దోపిడీ కోసం కోట్ల మంది, ఆదివాసి జీవితాలను అంతం చేశారు, చాల మందిని దాపివేశారు, చాలా మందిని జైల్లో నిర్భదించారు. సీపీఐ ( యమ్ ఎల్) పార్టీ ఏర్పడ్డ నుంచి, దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనలు, మైనార్టీలు, ఏంతో ఆత్మ గౌరవం తో పార్టీ లో చేరి బస్వాధీనతి చేసుకొని, గ్రామంలో అంటరానితనం, బస్వాముల దోపిడీ, ఫారెస్ట్ దోపిడీ, వడ్డీ వ్య పరుల దోపిడి, అంతరించి పెదలే గ్రామ స్వరాజ్యులు ఏర్పారచుకొన్నారు అని మాకంటూ కొండంత అండ పార్టీ ఉన్నది అనే భారసాతో తెలంగాణ రైతంగా సాయు దా పోరాటం, శ్రీకాకుళం విప్లన పోరాటాలు, జీగిత్యాల జేత్రయాత్ర, విద్యార్థులు గ్రామాలకు తరాలండి నినాదాలతో విప్లవ పోరాటాలతో భారత దేశం లో దళితులు, బడుగు, బలహీనలు, తమ అసిత్వ పోరాటాలతో, పార్టీ చూపిన సంఘీక సమానత్వతో జీవనం సాగించారు, ఇది విప్లవ వసంత మేఘా గర్జన స్పూర్తితో ఎన్నో త్యాగాలతో ప్రజా లో వచ్చిన మార్పు,ఈ మార్పును సహించలేని, మనువాదదర్మం, బ్రాహ్మనియా, మోడీ అడ్డం పెట్టు కొని, ఆకాండ హిందూ దేశం పేరుతో, మను దర్మం అమలు కోసం తీవ్రంగ్గా కృషి చేస్తున్నది, ఇందులో భాగమే ఆదివాసి ల అడివి నుండి తరిమివేత, దళితుల పై దాడులు, మైనారటి ల పై దాడులు, అంటేద్కర్ రాసిన రాజ్యాంగం పై దాడులు, దేశం మొత్తం అల్లాకొల్లంగా మరింది, దేశంలో మొత్తం నిరుద్యోగం, కార్మికుల కు పని లేదు, వలసలు, మరో పక్క మధ్యభారతా దేశం మొత్తం అక్రమ మైనింగ్ వ్య తిరేక పోరాటాలు ఆదివాసీలు కొనసాగిస్తున్నారు, మోడీ అప్రకటిత ఏమర్జెన్సయి కి వ్యతిరేకంగ, విప్లవ సమూస్తలు, అభ్యుదయ, ప్రగతిశీల,, అంబేద్కర్ వదులు, కావులు, మేధావులు, ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ప్రత్నమయ్య దారి చూపాలి, అందుకోసం ప్రజా ప్రత్నమయ్య వేదిక కూడా ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో – తెలంగాణరోష్ట) కర్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్, ఆంధ్రప్రదేశ్ ర కర్ర దర్శి జయరామ్–మహారాష్ట్ర కార్యదర్శి దింగంబర్,పిఓడబ్లు జాతయ అద్యక్షరాలు సంపంగి పద్మక్క నకిరేకంటి చిట్టిబాబు . సుదకర్,అధికార ప్రతినిధిమాహారాష్ట్ర కమిటీ సభ్యులు మతువబయి,రంనందో. లక్ష్మన్. తదితరలు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో భగ్గు మన్న బిజెపి కార్గే దిష్టిబొమ్మ దహనం!





ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 22,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు నేలకొండపల్లి సెంటర్‌లో శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయినప్పటికీ, పార్టీ కార్యకర్తలు తమ నిరసనను గట్టిగా వినిపిస్తూ ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని విస్మరించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశ ప్రధానిపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు పదేపదే అసభ్యకరమైన మరియు పిచ్చి మాటలతో విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా పోగొడుతున్నాయని ఆయన హెచ్చరించారు. ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, యువ మోర్చా నాయకులు తంగేళ్ల సతీష్, ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, కాండబోయిన గోపి, మండల నాయకులు పిట్టల సూరిబాబు, సురేపల్లి జ్ఞాన రత్నం, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకట్, అనిల్, మూడు రమేష్, శ్రీనివాస్, నారాయణ, గెల్లా చక్రపాణి, దారావత్ వీరునాయక్ తదితరులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

# హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరుగురు అసోసియేట్ ప్రొఫెసర్లకు ఘన సన్మానం

**పరిశోధన, బోధనలో విశిష్ట సేవలకు గుర్తింపు**



హయత్‌నగర్, ఏప్రిల్ 22 (నగర నిజం): హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరుగురు అసోసియేట్ ప్రొఫెసర్లను వారి విశిష్ట సేవలు, పరిశోధనలో సాధించిన విజయాలు మరియు విద్యా రంగానికి అందించిన కృషికి గాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. ఎస్. సుబ్రహ్మణ్యం, డా. పి. రమాదేవి (కామర్స్), డా. శ్రీపతి నాయుడు (పోలిటికల్ సైన్స్), డా. డి. మక్లా (ఇంగ్లీష్), డా. మధు ధర్మపురి (ఫిజిక్స్), డా. బాలనరసింహ (కెమిస్ట్రీ)లను ప్రత్యేకంగా అభినందించారు. స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డా. ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు మాట్లాడుతూ, అధ్యాపకులు విద్యా, పరిశోధన రంగాల్లో సాధించిన విజయాలు సంస్థ ప్రతిష్టను పెంచాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉన్నత విద్యలో మరింత శ్రేష్ఠత సాధించేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, ఇందిరతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై సమీక్ష డీఆర్ఎస్‌సీ సమావేశంలో కీలక చర్చలు

**శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి సూచన**




ఎల్బీనగర్/రంగారెడ్డి, ఏప్రిల్ 22 (నగర నిజం): జిల్లాలో పెరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి సారిస్తూ బుధవారం కలెక్టరేట్ మినీ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధ్యక్షత వహించి, కమిటీ సభ్యులతో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన చర్యలను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రాంతాల్లో సంబంధిత శాఖలు చేపడుతున్న చర్యలు, యంత్రాంగం పనితీరు, సమస్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రమాదాల తగ్గింపుకు అవసరమైన చర్యలను సమన్వయంతో అమలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు లేవనెత్తిన అంశాలు, సూచనలను వివరంగా చర్చించి, వాటిని రోడ్లు మరియు భవనాల (ఆర్‌డబి) శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లు నమోదు చేశారు. భవిష్యత్తులో రహదారి భద్రతను మరింత మెరుగుపరిచే చర్యలకు ఇవి మార్గదర్శకంగా ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే కీలక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయ్యాలి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**జూన్ మొదటి వారానికి బైపాస్--కేబుల్ బ్రిడ్జ్ మధ్య రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి**

**మొక్కజొన్న 2.17 లక్షల టన్నులు, వరి 2,37,500 టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా వేగవంతం చేయాలి**

**92 కోట్లతో 20 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్ ప్రతిపాదనలు 50 శాతం కేంద్ర నిధుల సమీకరణకు చర్యలు**

**ఎస్టీపీ, యూజీడీ, రోప్‌వే అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలి**



ఖమ్మం: (నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 22 అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, పంటల కొనుగోలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రగతి, ఖమ్మం నగర కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూపంటల కొనుగోళ్లు, నగర అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారానికి బైపాస్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న గ్యాప్ కూడాఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఖమ్మం నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, క్రీడాకారుల వసతి గృహాలు, అతిథి గృహం, కన్వెన్షన్ హాల్ వంటి సదుపాయాలతో 20 ఎకరాల్లో 92 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కనీసం 50 శాతం కేంద్ర నిధులు సమీకరించేలా చర్యలు తీసుకోవాలని, 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.సింథటిక్ రన్నింగ్ ట్రాక్ అత్యున్నత నాణ్యతతో నిర్మించబడిందని, దానికి సరైన నిర్వహణ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే క్రీడా కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్ డివైడర్ అధిక స్థలం ఆక్రమిస్తోందని, భవిష్యత్తులో మార్పులు చేయాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణంలో వర్షాల వల్ల పనులు ఆగకుండా అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, ఈ నెలలో బేస్‌మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పంటల కొనుగోళ్లు సమాంతరంగా జరగాలని, మార్కెట్ కాంపౌండ్ వాల్, మిగిలిన షెడ్లు ఈ నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు.మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సోలార్ పవర్ వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, విక్రయం అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. వరదల సమయంలో మార్కెట్‌లో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంటల కొనుగోళ్లపై మంత్రి మాట్లాడుతూ ఏ కేంద్రంలోనూ గన్నీ బ్యాగుల కొరత రాకూడదని, అవసరమైన చోట అదనపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పీఏసీఎస్‌లలో డిమాండ్ మేరకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిల్వ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ఇతర జిల్లాలతో సమన్వయం చేసుకుని వరి తరలింపులు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండగా 2.17 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 39 వేల టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. జిల్లాలో 72 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోళ్లకు 308 కేంద్రాలు ప్రతిపాదించగా, 240 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. 45 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.టీయూఎఫ్ఐడీసీ క్రింద 66 పనులు మంజూరు కాగా 63 పూర్తయ్యాయని, మిగిలిన 3 పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సింథటిక్ ట్రాక్‌ను 5 లేయర్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించామని చెప్పారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్డు, డివైడర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి పనులు జూలై చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మే నెలలో వేగంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు**




ఖమ్మం: (నగరం నిజం బ్యూరో )ఏప్రిల్ 22,ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌ల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటిపేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్ అర్బన్ తహసీల్దార్ జయచందర్ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు



మీర్పేట్ ఏప్రిల్ 22 (నగరని జం)భారతీయ జనతా పార్టీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమం.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీ పై తీవ్రస్థాయిలో వివాదాస్వ వ్యాఖ్యలు చేసినారు, చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రధాన మంత్రి మోడీని ఉద్దేశించి ఉగ్రవాది అనడం, ఉగ్రవాదితో పోల్చడంపై మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 బిజెపి ఆధ్వర్యంలో తీవ్రంగా స్పందిస్తూ మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహన చేసినారు, అనంతరం మల్లికార్జున్ ఖర్గే డౌన్ డౌన్ అని నినాదాలు కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం, దీనికి ఆయన వెంటనే ప్రధాన మోడీకి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజ్, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, ఇంద్రావత్ రవి నాయక్, మేకల రవీందర్ రెడ్డి, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, సత్తయ్య, సుధాకర్, వేణు గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, మల్లేష్, కిషోర్, శశి, శివ, జేడీ పవన్, ప్రతాప్ రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగవరం జడ్పీహెచ్ఎస్‌కు క్రీడా కిరీటం పెట్టిన గురువు... లక్ష్మీదేవికి ఘన వీడ్కోలు





మేడ్చల్, ఏప్రిల్ 22 (నగర నిజం)ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు అవంగపురం లక్ష్మీదేవి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ప్రాంగణం శిష్యుల జ్ఞాపకాలతో, గురువు పట్ల కృతజ్ఞతాభివ్యక్తులతో కదిలిపోయింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి తదితరులు హాజరై ఆమె సేవలను కొనియాడారు.

### క్రీడల ద్వారా జీవిత పాఠాలు నేర్పిన గురువు

లక్ష్మీదేవి కేవలం వ్యాయామ ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా, విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకురాలిగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. పూడూరు, జీడిమెట్ల, శ్రీరంగవరం పాఠశాలల్లో పనిచేస్తూ క్రీడలను ఒక సాధనంగా మార్చి, విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావనను పెంపొందించింది.

### జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి శిష్యుల విజయ యాత్ర

ఆమె శిక్షణలో అనేక మంది విద్యార్థులు అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. పల్లెటూరి పిల్లలకు అవకాశాలు కల్పించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆమె పాత్ర విశిష్టమైంది.

### పాఠశాల అభివృద్ధికి అంకిత భావం

శ్రీరంగవరం జడ్పీహెచ్ఎస్‌లో క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా పరికరాల సమీకరణ, పోటీల నిర్వహణలో లక్ష్మీదేవి ముందుండి పనిచేసింది. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని ప్రతి విద్యార్థిలో నాటుతూ, శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలం కూడా పెంపొందించింది.

### శిష్యుల హృదయాల్లో చిరస్థాయిగా

పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో మాట్లాడుతూ లక్ష్మీదేవి మాకు గురువు మాత్రమే కాదు, జీవితాన్ని గెలవడం నేర్పిన మార్గదర్శి అని పేర్కొన్నారు. మా విజయాల్లో ప్రతి అడుగులో ఆమె ప్రభావం ఉందని, ఆమె క్రమశిక్షణ, ప్రేమ, ప్రోత్సాహం మాకు ఎప్పటికీ దారి చూపిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా బాబు యాదవ్, శ్రీకాంత్ తదితర పూర్వ విద్యార్థులు గురువుపై తమ అనుభవాలను పంచుకుంటూ ఆమె సేవలను కొనియాడారు.

### ఘన సన్మానం

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు లక్ష్మీదేవిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం ఆనందభాష్పాలతో, అభినందనలతో నిండిపోయింది.

ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రజిత, హెచ్.ఎం రాజశేఖర్, కౌన్సిలర్లు ఓం ప్రకాష్ గౌడ్, దాది నర్సింహా, చిన్నోళ్ల భాస్కర్, సద్ది సురేష్ రెడ్డి, బాబు యాదవ్, శ్రీకాంత్, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ అధ్యాపక కార్యవర్గం ఏర్పాటు: టిజిఆప్త

### యూనివర్సిటీ అధ్యక్షులుగా డా. సి హెచ్ చంద్రయ్య



కూకట్పల్లి, ఏప్రిల్ 22,(నగర నిజం ప్రతినిధి) : తెలంగాణ అల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం అధ్యాపకుల సంఘము (టిజిఆప్త) అధ్వర్యంలో మంగళవారం రోజు సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కమిటీ నియమించడం జరిగింది. వివిధ రకాలుగా పనిచేస్తున్న అధ్యాపకులు పార్ట్ టైం( అవర్ బేసిస్), గెస్ట్ పాకల్టీ, ఏక మొత్తం పాకల్టీ లుగా పనిచేస్తున్నారు. అందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రతి అధ్యాపకునికి నెలకు 50,000/- జీతం కన్సాలిడేటెడ్ పేమెంట్ ఇవ్వాలని, ఇంత వరకు టీజీఆప్త చేసిన, చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వ స్పందన వివరించి అధ్యాపకుల సమిష్టికృషి వల్లనే లక్ష్యం చేరుకొంటామని దిశానిర్దేశం చేయడం జరిగింది. అనంతరం యూనివర్సిటీ కమిటీ నియమించడం జరిగింది. అందరి ఆమోదంతో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ (టీజిఆప్త -ఎస్ పిఆర్ టియూ) అధ్యక్షులుగా డా.సి హెచ్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శగా డా. ఎం. రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డా. ఎన్ శ్రీనివాసన్, డా. షేక్ హసీన, డా. రవీందర్ నాయక్, డా. రాయల హరిచంద్ర, డా మంచాల మహేశ్వర్ లను అందరి అధ్యాపకుల ఆమోదంతో నియమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టి జి ఆప్త రాష్ట్ర కార్యవర్గం నూతనంగా ఎంపికైన యూనివర్శిటీ కమిటీకి అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యాపకుల సంక్షేమం కోసం పనిచేయాలని మీకు రాష్ట్ర నాయకత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, ప్రజాప్రభుత్వంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులతో ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకునేలా పనిచేయాలని టీజీఆప్త రాష్ట్ర కార్యవర్గం సూచించింది.

# ఇంద్రుడిని గుండెల్లో దాచుకున్నారు విద్యాసాగర్‌ను యాది మర్చారు

**నేతల తీరుపై సర్వత్రా విమర్శలు**

**ప్రమాదంలో ఇంద్రారెడ్డి తో పాటు ప్రాణాలు కోల్పోయిన శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేత జీవై.విద్యాసాగర్, డ్రైవర్ శేఖర్ ముదిరాజ్**

**విద్యాసాగర్, శేఖర్ ముదిరాజ్ ఇద్దరూ శంషాబాద్ వాసులే**

**26 ఏళ్ల క్రితం శంషాబాద్ పరిధిలోని పాలమాకుల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో మృత్యువు ఒడికి చేరిన ఇంద్రారెడ్డి**

**ఏటా ఇంద్రారెడ్డికి నేతల నివాళి**

**మరి కాంగ్రెస్ నేత విద్యాసాగర్ కు ఏదీ నివాళి....?**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి) : అదొక పీడకల.... ప్రజల హృదయాలను గెలిచి చేవెళ్ల గడ్డపై తిరుగులేని నేతగా ఎదిగిన పట్లోళ్ల ఇంద్రారెడ్డిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించిన రోజు అది. పారే సెలయేరులా చెరగని చిరునవ్వుతో ఎప్పుడూ ప్రజల్లో ఉండి ఇంద్రారెడ్డిఓ వివాహ వేడుకలో పాల్గొని ఇంటికి తిరిగి వస్తూ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళిన రోజు అది. జనహృదయనేతగా ఎదిగిన ఇంద్రారెడ్డి అకాల మరణం.... చేవెళ్లగడ్డతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది ఆయన అభిమానుల గుండెలను పిండేసింది. ఆ పీడకలకు నేటికీ సరిగ్గా 26 ఏళ్లు.26 ఏళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాలమాకుల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంద్రారెడ్డి తో పాటు శంషాబాద్ లోని సిద్ధాంతి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఇంద్రారెడ్డి వీరాభిమాని జీ.వై. విద్యాసాగర్, ఇంద్రారెడ్డి కారు డ్రైవర్ శేఖర్ సైతం ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. 2000 సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన మహబూబ్నగర్ జిల్లా లోని షాద్నగర్ వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొనడానికి ఇంద్రారెడ్డి ఇంటి నుండి బయలుదేరారు. కారు డ్రైవర్ గా పనిచేస్తున్న శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి వాసి శేఖర్ కు అప్పుడప్పుడే వివాహం కావడంతో నెలరోజుల పాటు సెలవు పెట్టాడు. డ్రైవర్ లేకపోవడంతో ఇంద్రారెడ్డి స్వయంగా తన క్వాలిస్ వాహనాన్ని నడుపుకుంటూ శంషాబాద్ కు చేరుకున్నారు. శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవై విద్యాసాగర్ ఇంద్రారెడ్డికి వీరాభిమాని.దీంతోవివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొనడానికి షాద్నగర్ వెళ్దామని విద్యాసాగర్ కు ఫోన్ చేశారు ఇంద్రారెడ్డి. వస్తూ వస్తూ డ్రైవర్ శేఖర్ ను తీసుకొని రావాలని ఇంద్రారెడ్డి విద్యాసాగర్ కు సూచించడంతో శేఖర్ ను వెంటబెట్టుకొని సిద్ధాంతి చౌరస్తాకు చేరుకున్నాడు విద్యాసాగర్. అందరూ కలిసి షాద్నగర్ వెళ్లారు. ఈ మేరకు నేతల సందడి, కార్యకర్తలు అభిమానులతో కలిసి రిసెప్షన్ వేడుకలు పాల్గొన్న ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నేత జీవై విద్యాసాగర్ అదే రోజు రాత్రి ఇంటికి తిరుగు పయనమయ్యారు. అయితే శంషాబాద్ పరిధిలోని పాలమాకుల్ వద్దకు రాగానే వీరి వాహనం అదుపుతప్పి ముందుగా వెళుతున్న లారీని ఢీ కొట్టింది. ప్రమాదం దాటికి వాహనం నుజ్జు నుజ్జు కావడంతో ముందు సీట్లో కూర్చున్న కాంగ్రెస్ సీనియర్ నేత విద్యాసాగర్, డ్రైవర్ శేఖర్ తో పాటు వెనక సీటు లో కూర్చున్న ఇంద్రారెడ్డి సైతం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అప్పట్లో చేవెళ్ల గడ్డ తో పాటు యావత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను దుఃఖ సాగరంలోకి నెట్టేసింది. ఆ తర్వాత ప్రతి ఏటా దివంగత జనహృదయ నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుటుంబ సభ్యులతో పాటు అభిమానులు, పార్టీ నేతలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ప్రతి ఏటా ఏప్రిల్ 22వ తేదీన ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ నివాళి అర్పిస్తున్న నేతలు ఇంద్రన్నతో పాటు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, ఇంద్రారెడ్డి వీరాభిమాని జీవై విద్యాసాగర్ ను మర్చిపోతుండడం పట్ల విద్యాసాగర్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంద్రారెడ్డి తో పాటు విద్యాసాగర్ ను కూడా జ్ఞాపకం చేసుకొని ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంద్రారెడ్డి వర్ధంతి రోజున కనీసం కాంగ్రెస్ నేతలు కూడా జీవై విద్యాసాగర్ ను జ్ఞాపకం చేసుకోకపోతుండడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి కార్మికుల సమస్యలపై ప్రభుత్వంపై బంగారు శశికుమార్ ఆగ్రహం

**పేస్కేలు, బకాయిల చెల్లింపు, డిమాండ్లపై స్పష్టత లేకపోతే పోరాటం మరింత ఉధృతం**



ఎల్బీనగర్, ఏప్రిల్ 22 (నగర నిజం): ఆర్టీసీ కార్మికుల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పెండింగ్ బకాయిలు, పేస్కేలు అమలు, ఉద్యోగ భద్రత వంటి కీలక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికులు సమ్మె బాట పట్టారు. ఈ పరిణామాలపై "బీజేపీ యువనేత (అడ్వకేట్) బంగారు శశికుమార్" స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాపాలన పేరిట ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన డిఏలు, 2017 మరియు 2021 పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం వల్ల వారు మనస్థాపానికి గురై సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు భరోసా కల్పించాలని కోరారు. 2021 నుండి 2025 వరకు ఉన్న పేస్కేలు తక్షణమే అమలు చేసి, 2017 ఏరియర్లను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. అలాగే కార్మికులపై అధిక పనిభారం తగ్గించడంతో పాటు, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్వయంగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి నడపాలని సూచించారు. ఆర్టీసీ ఆస్తులను రక్షిస్తూ, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలని పేర్కొన్నారు. అద్దె బస్సుల్లో పనిచేస్తున్న డ్రైవర్లను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2019లో నమోదైన కార్మికులపై కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని సూచించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ప్రభుత్వం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలకు దిగాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కూడా డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు రాకపోతే, ఆర్టీసీ కార్మికుల పోరాటం మరింత ఉధృతమవుతుందని బంగారు శశికుమార్ హెచ్చరించారు.

# తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ బసప్ప ఆధ్వర్యంలో

**డీఎస్పీ చేతులమీదుగా పోలీసు సిబ్బందికి**

**టోపీలు, వాటర్ బాటిళ్లు, కూలింగ్ గ్లాసెస్ పంపిణీ**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 22 :వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని తాండూర్ పట్టణంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి లయన్స్ క్లబ్ తాండూర్ వారి తరపున లయన్స్ క్లబ్ తాండూర్ అధ్యక్షులు ఆర్ శరణ్ బసప్ప ఆధ్వర్యంలో డీఎస్పీ చేతుల మీదుగా టెంపరేచర్ వాటర్ బాటిల్స్ , కూలింగ్ గ్లాసెస్ , క్యాప్స్ తో కూడిన కిట్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు ట్రాఫిక్ పోలీసుల సంరక్షణకై అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేపట్టాలని అన్నారు. డీస్పీ నర్సింగ్ యాదయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో తాండూర్ డీస్పీ నర్సింగ్ యాదయ్య ,తాండూర్ టౌన్ సిఐ పరమేశ్వర గౌడ్, తాండూర్ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని మండలాల ఎస్ఐ లు, తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ .శరణ్ బసప్ప, కోశాధికారి గౌరీ శంకర్, సల్లా దామోదర్, ఓం ప్రకాష్ సోమాని, వై .బసనప్ప,గులి శివకుమార్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.


నగరనిజం


23 గురువారం,ఏప్రిల్,2026

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఆర్టీఐ చట్టానికి పాతర!

**సమాచారం దాచిపెట్టడంలో ఆంతర్యమేమిటో పీఐఓ చెప్పాలి..**
**నెలలు గడుస్తున్నా వివరాలివ్వని పౌర సమాచార అధికారి**
**అప్పీల్ చేసినా స్పందించని అప్పిలేట్ అధికారి తీరుపై సర్వత్రా విమర్శలు**
**మున్సిపల్ కార్యాలయంలో ఉన్నట్లా? లేనట్లా? అధికారుల తీరుపై అనుమానాలు**
**మున్సిపల్ కార్యాలయం ఎదుట 'ఆర్టీఐ ఫోరం' తీవ్ర నిరసన**
**త్వరలో సమాచార కమిషన్‌కు ఫిర్యాదు, కోర్టులో పిటిషన్: రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గుప్తా**





Date: 12/03/2026
FORAM FOR R.T.I HUMAN RIGHTS WELFARE ASSOCIATION
To
కమిషనర్
ఎల్లం పేట్ పురపాలక సంఘం
విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాము. సామాన్య ప్రజల సంక్షేమమే ఫోరమ్ ఆర్ .టి .ఐ హ్యూమన్ రైట్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ లక్ష్యం .
T రమేష్ గుప్తా
అధ్యక్షులు తెలంగాణ
Forum for R.T.I Human Rights Welfare Association
Yellampet Municipality 12 MAR 2026 Medcnal-Malkajgiri Dist


సమాచార హక్కు చట్టం 2005 మొదటి అప్పీలు సెక్షన్ 19(1) ప్రకారం
మొదటి అప్పిలేట్ అధికారి గారికి
24/03/2026
ఎల్లంపేట పురపాలక సంఘం
అయ్యా, విషయము సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 19(1) ప్రకారము చేసుకుంటున్న దరఖాస్తు ...
T రమేష్ గుప్తా
11-17/3, మేడ్చల్
9010987677
Yellampet Municipality 24 MAR 2026 Medcnal-Malkajgiri Dist

మేడ్చల్, ఏప్రిల్ 22 (నగరం నిజం) మేడ్చల్ జిల్లా, ఎల్లంపేట్ పురపాలక సంఘంలో ప్రజా సమాచార అధికారులు పారదర్శకతకు పాతరేశారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం పెంచేందుకు తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని ఇక్కడి అధికారులు తుంగలో తొక్కుతున్నారు. పౌరులు సమాచారం అడిగితే ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రజా సమాచార అధికారి (పీఐఓ), అప్పిలేట్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అధికారుల బాధ్యతారాహిత్యాన్ని నిలదీస్తూ సోమవారం ఎల్లంపేట్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 'ఫోరం ఫర్ ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ' ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.

**నెలలు గడుస్తున్నా వీడని మౌనం:**
ఎల్లంపేట్ మున్సిపాలిటీకి సంబంధించి పలు కీలక వివరాలు కోరుతూ గత ఏడాది డిసెంబర్ నెలలో ఫోరం సభ్యులు సమాచార హక్కు చట్టం కింద ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేశారు. నిబంధనల ప్రకారం నెల రోజుల్లో సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అధికారులు ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేశారు. పీఐఓ నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో, గత నెల (మార్చి 12, 2026 న) ఉన్నతాధికారి అయిన అప్పిలేట్ అధికారికి సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అప్పిలేట్ అధికారి కూడా దరఖాస్తును బుట్టదాఖలు చేసి మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**దాచిపెట్టడంలో ఆంతర్యమేమిటి?**
ప్రజలకు పారదర్శకంగా ఉండాల్సిన అధికారులు, సమాచారాన్ని గోప్యంగా ఉంచడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆర్టీఐ ఫోరం ప్రతినిధులు పీఐఓను సూటిగా నిలదీశారు. కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలు బయటపడతాయన్న భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నారా? అసలు ఎల్లంపేట్ మున్సిపాలిటీలో అధికారులు ఉన్నట్లా లేనట్లా? అంటూ ఘాటుగా విమర్శించారు. దరఖాస్తుదారులకు కనీస సమాధానం ఇవ్వకుండా విధి నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు.

**కోర్టు మెట్లు ఎక్కిస్తాం: రమేష్ గుప్తా తాళ్ళపల్లి**
"ఆర్టీఐ చట్టాన్ని అపహాస్యం చేస్తున్న ఎల్లంపేట్ మున్సిపల్ పీఐఓ, అప్పిలేట్ అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రతి ఒక్కరికీ కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వీరికి చట్టం సత్తా ఏమిటో చూపిస్తాం. అధికారుల ఇష్టారాజ్యంపై రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నాం. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన పీఐఓ, అప్పిలేట్ అధికారులపై ప్రైవేట్ కోర్టులో త్వరలోనే పిటిషన్ దాఖలు చేసి న్యాయపరంగా పోరాడుతాం. రమేష్ గుప్తా తాళ్ళపల్లి, అధ్యక్షులు, ఫోరం ఫర్ ఆర్ టీ ఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ.ఎల్లంపేట్ మున్సిపల్ అధికారుల ఏకపక్ష వైఖరిపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, కోరిన సమాచారాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఆర్టీఐ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉప్పల్ డిపో ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపినసిపిఐ పార్టీ నాయకులు




మేడిపల్లి,ఏప్రిల్22(నగరనిజం):తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగాబుధవారంమేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీకార్మికులకు మద్దతుగా నిలవడం జరిగినది.ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులుబుధవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు.జాయింట్ యాక్షన్ కమిటీ మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాతకూడా,ప్రభుత్వం స్పందించకపోవడంతోఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వంఎన్నికల ముందు ఇచ్చిన హామీలను,ఆర్టీసీ కార్మికులకు నెరవేర్చాలని కార్మికులు ముఖ్యంగా - 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు,ప్రభుత్వ ఉద్యోగులతో సమానత, పెండింగ్ బకాయిలు--పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు,డ్రైవర్లు-కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత,2019 సమ్మె కేసుల ఉపసంహరణ, సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోవారి డిమాండ్లు నెరవేర్చాలని, వారిడిమాండ్లునెరవేరేవరకు సిపిఐ పార్టీ వెన్నంటే ఉండి సమ్మెలో వారికి పూర్తిగా మద్దతుగా ఉంటూ వారి పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిపుట్ట లక్ష్మణ్ ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం యు మండల కార్యదర్శి, అధ్యక్షులు కే మహాలక్ష్మి భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ రమాతార, సిపిఐ పార్టీ నాయకులు గణేష్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# మోడీపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**మల్లికార్జున ఖర్గే చిత్రపటం దగ్ధం**
**తాండూరులో బీజేపీ నేతల నిరసన**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 22::దేశ ప్రధాని నరేంద్రమోడిపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేసిన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తాండూరు బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.బుధవారం బీజేపీ పట్టన అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, కౌన్సిలర్లు, తదితరులు నిరసన వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్రమోడిని టెర్రసిస్ట్ అంటూ మల్లికార్జున ఖర్గే వాఖ్యలు చేయడాన్ని ఖండించారు. వ్యతిరేకంగా నినాదాలు చేసి.. మల్లికార్జున ఖర్గే చిత్రపటాన్ని దగ్ధం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారిని టెర్రరిస్టుగా పోల్చడం సరికాదని, మల్లికార్జున ఖర్గే తన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ పార్టీని విష సర్పాలుగా పోల్చడం పట్ల మల్లికార్జున్ ఖర్గేపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు ఇందూర్ రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంతటి రాజు, ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చెదిరి ప్రకాష్, ప్రహ్లాద్ జాదవ్, బిచ్చప్ప, రామచందర్, కావాలి కృష్ణ, శివాజీ ఠాగూర్, బస్వరాజ్, వడ్డే సాయిలు, బబ్లూ, వీరన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ పాఠశాల లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారినీ నీలిమ



మెదక్ బ్యూరో :నగర నిజం: 22ఏప్రిల్ 20262026 - 27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు బెస్టు అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి వి. నీలిమ తెలిపారు. జిల్లాలో మొత్తం 20 ఖాళీలు ఉండగా అందులో 3వ తరగతిలో 10 సీట్లు, 5వ తరగతిలో 05 సీట్లు మరియు 8వ తరగతిలో 05 సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందినవారు అయి ఉండాలని, బాలికలకు 33% సీట్లు రిజేర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించ బడును. కావున ప్రవేశం కొరకు అన్ని గిరిజన తెగలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అదికారి సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సేయింట్ జోసెఫ్ హైస్కూల్ సంగారెడ్డి, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం సిద్దిపేట పాఠశాల లలో ప్రవేశం కల్పిస్తామని వివరించారు.ఇట్టి దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ కలక్టర్ కాంప్లెక్స్, మెదక్ రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17 నందు 22-04-2026వ తేది నుండి 29-04-2026వ తేది వరకు పొందగలరని, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/- లు మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000/- లలోపు ఉండాలని, దీనితో పాటు మీ సేవా నుండి పొందిన కులము, మున్సిపల్ లేదా తహసీల్దార్ లచే దృవీకరించబడిన పుట్టిన తేది దృవీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గత సంవత్సరం పూర్తి చేసిన తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మరియు 2 పాస్పోటు సైజు ఫోటోలు తప్పనిసరిగా జతపర్చవలెనని గిరిజన అభివృద్ధి అదికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో తేది: 07-05-2026 సాయంత్రం 5-00 గంటల లోపు అందజేయాలని, అదే విధంగా తేది:14 -05 -2026 రోజున ఉదయం 11-00 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయం, మెదక్ నందు లాటరీ పద్ధతిన డ్రా తీసి విద్యార్థుల ఎంపిక నిర్వహించబడునని, ఎంపిక అయిన విద్యార్థుల జాబితా (సెలక్షన్ లిస్టు) తేది: 16-05-2026 రోజున జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, మెదక్ నందు ప్రకటించబడునని, ఎంపిక అయిన విద్యార్థులకు మొదటి దఫా తేది : 20-05-2026 మరియు రెండో దఫా తేది: 30-05-2026 తేదిలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఇట్టి అవకాశాన్ని జిల్లా లోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు.

# సమ్మె శాంతియుతంగా నిర్వహించాలి.. అశాంతికి తావిస్తే చర్యలు: ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ బ్యూరో : నగర నిజం :మెదక్ జిల్లాలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టవ్యవస్థను కాపాడటం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. సమ్మె ప్రజాస్వామ్య హక్కు అయినప్పటికీ, అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని సూచించారు.సమ్మె కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే వారికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ సిబ్బంది తిరిగి డ్యూటీలో చేరినా వారికి పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.బస్సుల రాకపోకలు, డిపోలు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమ్మెలో పాల్గొనే కార్మికులు పరస్పర గౌరవంతో వ్యవహరించాలని, ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.మెదక్ జిల్లా ప్రజలు శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

23 గురువారం,ఏప్రిల్,2026

# నార్సింగి రాజ పుష్ప వద్ద స్విమ్మింగ్‌పూల్‌లో పడి బాలుడు మృతి

**రాజ పుష్ప ప్రావెన్షియా క్లబ్ హౌస్ స్విమ్మింగ్ పూల్ వద్ద ఘటన**

**ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడి రిషాన్ రెడ్డి అనే మూడేళ్ల బాలుడు మృతి**








రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి)రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మూడున్నర ఏళ్ల బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడి ప్రాణాలు కోల్పోయాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న బాలుడి మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయితీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన రాజ పుష్ప ప్రావెన్షియా క్లబ్ హౌస్ స్విమ్మింగ్ పూల్ లో బుధవారం నాడు చోటుచేసుకుంది. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లపు దినేష్ రెడ్డి – మానస దంపతులు వ్యాపార రంగంలో కొనసాగుతున్నారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజ పుష్ప ప్రావెన్షియా క్లబ్ హౌస్ నివాసముంటున్న వీరికి మూడున్నర ఏళ్ల బాలుడు ఉన్నాడు. అయితే వ్యాపారరీత్యా ఏప్రిల్ 15వ తేదీన దినేష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ వెళ్లారు. అయితే ఏప్రిల్ 16వ తేదీన వీరి చిన్న కుమారుడు రిషాన్ రెడ్డి (మూడున్నర ఏళ్ళు) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడ్డాడు. పస్మారక స్థితికి చేరుకున్న బాలుడిని కుటుంబ సభ్యులు హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్ కి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం నాడు బాలుడు మృతి చెందినట్లు నార్సింగి పోలీసులు ప్రకటించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు వెల్లడించారు.



## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లాపూర్ మండలం నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు తీసుకున్న రాము చందర్.

## బోరబండలో దళిత రత్న గౌరవం సామాజిక సేవలో కే. రవీందర్ కు విశిష్ట గుర్తింపు



**హైదరాబాద్,ఏప్రిల్ 23 (నగర నిజం ప్రతినిధి): బోరబండ వినాయకరావు నగర్ బస్ స్టాప్ సమీపంలోని పోచమ్మ గుడి అధ్యక్షుడిగా సేవలందిస్తున్న కే. రవీందర్‌కి సామాజిక సేవలో చేసిన విశిష్ట కృషికి గాను "దళిత రత్న అవార్డు" లభించింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కే. పెద్ద లక్ష్మణ్ గారి కుమారుడైన రవీందర్ గారిని పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు, అనుచరులు ఘనంగా అభినందించారు. ఆయన సాధించిన ఈ గౌరవంపై అందరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ. లక్ష్మణ్ గౌడ్, పండిత్ రాజేష్, ప్రవీణ్ గౌడ్, రాజేష్ యాదవ్, శ్రీనివాస్, సతీష్, రాజు, కే సురేందర్, కే.ప్రవీణ్ కుమార్ (కాంగ్రెస్ లీడర్) తదితరులు పాల్గొన్నారు.**

# హైకోర్టు తీర్పు రైతుల విజయం



**ధర్మం, న్యాయానిదే ఎప్పటికైనా విజయం**

**హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వంకు చెంపపెట్టు**

**కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22 ( నగరనిజం ) : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించడం పట్ల కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటీ శ్రీనివాస్ రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ తీర్పు కేవలం కేసీఆర్, హరీష్ రావులకు మాత్రమే కాదని, తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కలను నిజం చేసిన రైతులకు దక్కిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి, కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా, కనీసం వివరణ కోరకుండానే నోటీసులు ఇవ్వడం, విచారణ పూర్తికాక ముందే నివేదికను లీక్ చేయడం వంటి చర్యల ద్వారా గత ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని మండిపడ్డారు. నేటి హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం తన కుట్రపూరిత వైఖరిని మార్చు కోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఎడారి లాంటి ప్రాంతాలు కూడా పచ్చని పొలాలుగా మారాయని అన్నారు. ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్న వారికి న్యాయస్థానం సరైన గుణపాఠం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులపై ఆరోపణలు మానుకుని, ఇప్పటికే సిద్ధంగా ఉన్న నీటిని రైతులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ప్రజల నమ్మకాన్ని బలపరిచాయని, ధర్మమే గెలిచిందని, తెలంగాణ ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు న్యాయం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం పారదర్శకంగా జరిగిందని చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ ఈషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ లో సమ్మర్ క్యాంపు ప్రారంభం








నాగోల్/నగర నిజం : నాగోల్ సాయి నగర్ రోడ్ నెంబర్ 1 లో వ్యవస్థాపకులు, నాట్యాచార్య సంతోష్ గుప్తా నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ ఈషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ లో సంగీతానికి సంబంధించిన అన్ని నేర్పబడుతున్నాయి. అట్లాగే సమ్మర్ క్యాంపు కూడా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు, నాట్యాచార్య సంతోష్ గుప్తా మాట్లాడుతూ మావద్ద క్లాసికల్ అండ్ వెస్ట్రన్, జుంబ డాన్స్, యోగా, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కర్ణాటక వొకల్, గిటార్, డ్రమ్స్, పియానో, చెస్, జిమ్నాస్టిక్స్, కరాటే అందుబాటు ఫీజుతో నేర్పిస్తున్నట్లు తెలిపారు. కాగా సమ్మర్ క్యాంపు కూడా ప్రారంభమైందని ఇది కేవలం ఉదయం 9:00 గంటల నుండి 12:30 వరకు ఉంటుందని అన్నారు. రెగ్యులర్గా జరిగేటివి యధాతథంగా ఉంటుందన్నారు. అయితే ఈ సమ్మర్ క్యాంపులో చేరిన మొదటి 20 మందికి వెయ్యి రూపాయల డిస్కౌంట్ ఉంటుందని తెలియజేశారు. గత 8 ఏళ్ల నుండి ఇక్కడ ఏర్పాటుచేసి ఇవన్నీ పిల్లలకు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న వారంతా ఇప్పుడు చాలా గొప్ప స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు 9291234582, 8686558055 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

## ఏళ్ల నాటి సమస్యకు పరిస్కారం చూపిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**యాదవపురం పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు .**



నగర నిజం ప్రతినితి అనంతపురం : శెట్టూరు మండలం యాదవపురం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఏళ్ల నాటి సమస్యకు ఎట్టకేలకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ పరిష్కారం లభించింది. పాఠశాలలోని 28 మంది విద్యార్థుల కోసం గతంలో ప్రారంభించిన మరుగుదొడ్ల నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోవడంతో, విద్యార్థులు బహిర్భూమికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన మండల విద్యాశాఖ అధికారి-2 ఎంఈఓ వాణిదేవి పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా. సానుకూలంగా స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేశారు.నేడు పునర్నిర్మించిన బాత్‌రూములను విద్యార్థుల వినియోగం కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ట్రస్ట్ సభ్యుల సేవా దృక్పథాన్ని కొనియాడారు.విద్యార్థుల కష్టాలకు గత కొంతకాలంగా మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి, చొరవ తీసుకున్న ఎంఈఓ ఉపాధ్యాయ బృందాన్నిగ్రామస్తులు అభినందించారు. ముఖ్యంగా ఆడపిల్లలకు ఈ సౌకర్యం ఎంతో అవసరమని, స్వచ్ఛంద సంస్థలు ఇలా ముందుకు రావడం శుభపరిణామమని వక్తలు పేర్కొన్నారు.?తమ విన్నపాన్ని మన్నించి, పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల కు పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలోవాణిదేవి మండల విద్యాశాఖ అధికారి-2,పాఠశాల ఉపాధ్యాయులు రాజన్న, వన్నూరుస్వామి,పూర్వపు ఉపాధ్యాయులు మల్లికార్జున, వరలక్ష్మిట్రస్ట్ సభ్యులు మహేష్, తిప్పేస్వామి, విష్ణు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాదం బాలస్వామి,బాదం రామకృష్ణ జ్ఞాపకార్థం జ్ఞాన సరస్వతీ విగ్రహా ఆవిష్కరణ


## విగ్రహాల దాతలను అభినందించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ఏప్రిల్ 22,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీన్గరాల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి మరియు సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను బుధవారం రోజు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు.విగ్రహాల దాతలైన బాదం ప్రవీణ్ కుమార్,కిరణ్ కుమార్, పలస జనార్ధన్ గౌడ్,గరిగంటి లక్ష్మీనారాయణ,ఉద్యల అనంతరెడ్డి,గాజుల పేట హరికృష్ణలను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అభినందించారు.అదే విధంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు మరియు గ్రామ పెద్దలు జ్ఞాన సరస్వతి దేవి,సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాల విగ్రహాల ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దాతలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,పాఠశాల సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆటోమొబైల్ రంగంలో ఉద్యోగావకాశాలు టాటా స్ట్రైవ్ శిక్షణకు ఆహ్వానం




వనస్థలిపురం, ఏప్రిల్ 22 (నగర నిజం) : ఆటోమొబైల్ రంగంలో కెరీర్ సాధించాలనుకునే యువతకు Tata STRIVE స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ప్రకటించింది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ శిక్షణలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 2 మరియు 3 చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల సేవా టెక్నీషియన్ కోర్సును 12 వారాల పాటు అందిస్తున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు ఈ కోర్సుకు అర్హులు.అలాగే ఎలక్ట్రిక్ వాహన సేవా టెక్నీషియన్ కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సు వ్యవధి 12 వారాలు కాగా, ఒక వారం ఉద్యోగ శిక్షణ కూడా ఉంటుంది. 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు 2 సంవత్సరాల అనుభవం లేదా 12వ తరగతి ఉత్తీర్ణతతో 1 సంవత్సరం అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ శిక్షణలకు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత అర్హులు. శిక్షణ పూర్తయిన తరువాత ఉద్యోగ నియామక సహాయం కూడా అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.ఇక కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, కార్యాలయ సిద్ధత నైపుణ్యాలు వంటి అదనపు ప్రయోజనాలు కూడా అందిస్తారు. Tata STRIVE దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న సంస్థగా గుర్తింపు పొందింది. (Tata Strive) శిక్షణ కేంద్రం హయత్ నగర్ సమీపంలోని ఆటోనగర్ ప్రాంతంలో కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న యువత వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

# పాలిటెక్నిక్ కళాశాలకు కంప్యూటర్ల బహుకరణ



అబ్దుల్లాపూర్ మెట్, 22 ఏప్రిల్ (నగర నిజం) :విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అబ్దుల్లాపూర్ మెట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక విద్యకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని ముందుకు సాగాలని సూచించారు. కంప్యూటర్ విద్య ద్వారా నైపుణ్యాలు పెంపొందడంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు.రామోజీ ఫౌండేషన్ సహకారంతో అందించిన కంప్యూటర్లు విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడతాయని చెప్పారు. సాంకేతిక విద్యలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇది ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతర కృషి కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి ఒక కీలక అడుగుగా నిలిచింది.